www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 9 ఏప్రిల్ 2025

5

తూర్పుగోదావరి

సిసి రోడ్లకు ఎంఎల్ఎ నెహ్రూ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కామరాజుపేట, కొత్తపల్లి, గోకవరం, తిరుమలయపాలెం, మల్లవరం గ్రామాల్లో రూ.1.65 కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను జగ్గంపేట ఎంఎల్ఎ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నాడు చంద్రబాబు స్ఫూర్తితో గ్రామాల్లో రోడ్లు వేశారని, జగన్ ప్రభుత్వం రూ.12 వేల కోట్ల కేంద్రం నిధులను ఖర్చు చేయకుండా దారి మళ్లించారన్నారు. గతంలో గ్రామ పంచాయతీలకు పార్టీ రంగులు వేసుకున్నారని విమర్శించారు. పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ఏమిటో? గ్రామ స్వరాజ్యం ఏమిటో చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా కోచింగ్ సెంటర్లు

ఎక్కడా కానరాని నిబంధనలు
రూ.వేలకు వేలు ఫీజుల వసూలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

'త్వరపడండి శిక్షణ పొందండి... ర్యాంక్ కొట్టండి' అంటూ జిల్లాలోని కోచింగ్ సెంటర్లు ప్రకటనలతో ఊదరగొడుతున్నాయి. ఆకర్షణీయమైన బ్రోచర్లు, పోస్టర్లతో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను బుట్టలో వేసుకుంటున్నాయి. కొన్ని సెంటర్లు పిఆర్ఓలను నియమించుకుని వ్యాపారం సాగిస్తున్నాయి. ఇటీవల ఇంటర్ పరీక్షలు పూర్తయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు ఇఎపిసెట్ నిర్వహిస్తున్నారు. తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలనే యోచనతో తల్లిదండ్రులు ఉంటున్నారు. దీన్నే కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. ఇఎపిలో మెరుగైన ర్యాంకులు సాధించి, మంచి కాలేజీలో సీటు పొందాలనే తపనతో విద్యార్థులు కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. ఆయా కోచింగ్ సెంటర్లలో గతంలో విద్యార్థులు సాధించిన ర్యాంకులు, ఇతర వివరాలను తల్లిదండ్రులు తెలుసుకుని మరీ తమ బిడ్డలను చేరుస్తున్నారు. ఇంటర్ పరీక్షలు పూర్తి అయిన తరువాత ఇఎపి సెట్‌కు సుమారు 50 రోజుల సమయం ఉంటుంది. తక్కువ సమయంలో మెరుగైన శిక్షణ పేరిట పలువురు విద్యార్థులకు ఎరవేస్తున్నారు. 'సమయం లేదు.. త్వరపడండి.. డబ్బులు కట్టండి.. ర్యాంకు కొట్టండి..' అని విద్యార్థులను, తల్లిదండ్రులను ఊరిస్తున్నారు. ప్రముఖులకు శిక్షణ ఇచ్చిన ఫ్యాకల్టీ తమ కోచింగ్ సెంటర్లలో అందుబాటులో ఉన్నారని, తమవద్దే చేర్చాలని మరీ ప్రచారం చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా దాదాపు సుమారు 50కిపైగా కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. అత్యధికంగా రాజమహేంద్రవరం నగరంలో 30 వరకూ ఉన్నాయి. ఒక్కో కోచింగ్ సెంటర్ ఒక్కోధర నిర్ణయించాయి. రూ.6 వేల నుంచి రూ.60 వేల వరకూ ఫీజులు వసూలు చేస్తున్నారు. హాస్టల్ కావాలంటే రోజుకు రూ.150 నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలి. మరికొన్ని సెంటర్ల నిర్వాహకులు కోచింగ్, హాస్టల్‌కు కలిపి రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకూ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఏ సెంటర్‌లో నాణ్యమైన కోచింగ్ అందుతుందో తెలియక విద్యార్థులు తికమక పడుతున్నారు. కోచింగ్ సెంటర్లలో చేరే విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు పిండుతున్నారు. దరఖాస్తు పూరించిన వెంటనే అడ్మిషన్ ఫీజు చెల్లించాల్సిందే. మొత్తం ఫీజు చెల్లిస్తేనే తరగతి గదిలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇస్తామని తెగేసి చెబుతున్నారు. మొత్తం ఫీజు ఒకేసారి చెల్లిస్తే రూ.1000 రాయితీ ఇస్తామని ఊరిస్తున్నారు. కోచింగ్ సెంటర్లలో చాలావాటికి ప్రభుత్వ అనుమతి లేదు. [illegible] అనుమతి వ్యవహారాలు రాష్ట్రస్థాయిలో ఉండటంతో స్థానిక అధికారులతో నిమిత్తం లేకుండా విచ్చలవిడిగా సెంటర్లు వెలుస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అడ్డుకట్ట వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఓ కోచింగ్ సెంటర్‌లో ఇరుకు గదిలోనే శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీ విద్యార్థులే టార్గెట్

ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీ విద్యార్థులతో పాటు కార్పొరేట్ కాలేజీ విద్యార్థులనే కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు టార్గెట్ చేస్తున్నారు. సబ్జెక్టుల్లో పట్టుసాధించి, ఇంటర్‌లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు అయితే ఇఎపిసెట్‌లో మెరుగైన ర్యాంకులు సాధించే అవకాశం ఉంటుంది. ఇలాంటి విద్యార్థులను కోచింగ్ సెంటర్‌లో చేర్చుకుంటే.. వారి ప్రతిభను తమ ఖాతాలో వేసుకోవచ్చునని ఎత్తు వేస్తున్నారు. 'మొదటి బ్యాచ్ సిలబస్ 50 శాతం పూర్తి అయింది. రెండో బ్యాచ్ జరుగుతోంది. మూడో బ్యాచ్‌కు రేపటి నుంచి తరగతులు మొదలు పెడతాం..' అని తల్లిదండ్రులను తొందర పెడుతున్నారు. కోచింగ్ సెంటర్ వద్దకు వెళ్లిన తల్లిదండ్రులకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. హాస్టల్ కావాలన్నా తామే ఏర్పాటు చేస్తామని అంటున్నారు. కొన్ని కోచింగ్ సెంటర్లవారు ఇంటర్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారు. ఆ కాలేజీల విద్యార్థులు నేరుగా తమ కోచింగ్ సెంటర్‌కు వచ్చేలా ఒప్పందం చేసుకుంటున్నారు.

అనుమతులు లేకుంటే చర్యలు తీసుకోవాలి

ప్రవేశ పరీక్షలకు శిక్షణ పేరుతో జిల్లా వ్యాప్తంగా అనేక కోచింగ్ సెంటర్లు వెలిశాయి. మూడు నుంచి ఆరు వారాలపాటు శిక్షణ ఇచ్చేందుకు కాలేజీ ఫీజులకంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. వింత వింత ట్యాగ్‌లతో విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. తల్లిదండ్రుల జేబులను గుల్లచేస్తున్నారు. అనుమతులు లేని కోచింగు సెంటర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ప్రభుత్వ కాలేజీల్లో ఎపిఎంసెట్, నీట్ పరీక్షలకు ఉచితంగా కోచింగు ఇవ్వాలి.

- ఎన్.రాజా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్

ఆరోగ్యశ్రీ సేవలను తక్షణం పునరుద్ధరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బకాయిల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సోమవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపేయడం అన్యాయమని, వెంటనే ఈ సేవలను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ పథకంలో భాగంగా 90 ఆస్పత్రులు రోగులకు సేవలందిస్తున్నాయన్నారు. వాటిలో ప్రభుత్వ ఆస్పత్రులు 36 కాగా, ప్రైవేట్ ఆస్పత్రులు 39, ఇహెచ్ఎస్ 15 ఆస్పత్రులు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 3,255 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని ఎన్‌టిఆర్ వైద్య సేవగా పేరు మార్చారన్నారు. అయితే నెట్ వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) ఇప్పటికే పలు మార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సుమారు రూ.200 కోట్ల వరకూ బకాయిలు ఉన్నాయన్నారు. దీంతో కొన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలను నిలిచిపోయాయన్నారు. వెంటనే వీటిని పునరుద్ధరించాలన్నారు. కొన్ని ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్స్ లేకపోవడంతో ఇబ్బందులు తప్పట్లేదన్నారు. గైనిక్, జనరల్ సర్జరీ కేసులు మాత్రం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వస్తుండగా పిడియాట్రిక్ కేసులు ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ అవుతున్నాయన్నారు. గుండెకు సంబంధించిన కేసులన్నీ ఎక్కువ సంఖ్యలో ప్రముఖ ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేయడంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. జిల్లాలో సుమారు 10 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఇన్‌పేషెంట్స్‌గా సుమారు వేయి మంది వరకూ ఉన్నారని, వారికి సేవలు అందుతాయో లేదే తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి ఆరోగ్యశ్రీని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ.సుబ్రహ్మణ్యం, బి.పూర్ణిమరాజు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై ర్యాలీ

ప్రజాశక్తి-గోకవరం

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంఘీభావంగా గోకవరం మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో మంగళవారం శాంతియుత ర్యాలీని నిర్వహించారు. స్థానిక లూథరన్ చర్చి నుంచి ప్రారంభమై గోకవరం మెయిన్ రోడ్డు మీదుగా పంచాయతీ కార్యాలయం అక్కడనుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. క్రైస్తవులపై దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం టౌన్, తంటికొండ, గాదెలపాలెం, ఇటికాయలపల్లి, గోపాలపురం, రంప ఎర్రంపాలెం, వీరలంకపల్లి, గుమ్మలదొడ్డి, అచ్చుతాపురం, కొత్తపల్లి, కామరాజుపేట, కృష్ణునిపాలెం, మల్లవరం గ్రామాల పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పాస్టర్లు, క్రైస్తవులు

వాటర్ ట్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-గోకవరం

రానున్న రోజుల్లో నీటి ఎద్దడిని దష్టిలో ఉంచుకొని తాగునీటి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన హైస్కూల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన జిఎల్ఆర్ వాటర్ ట్యాంక్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. పంచాయతీ నిధులు రూ.5 లక్షలతో 10 వేల లీటర్ల సామర్థ్యంతో ఈ ట్యాంకును నిర్మించారు. కొబ్బరికాయ కొట్టి స్థానిక సర్పంచ్ శ్రావణికి మొదటిగా మంచినీళ్ల బిందెను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమండ్రి ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు వద్ద, డివిజనల్ ఆఫీసు, రూరల్ బ్రాంచ్ ఉద్యోగుల సహకారంతో, ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి డివిజన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశామని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ తెలిపారు. ఈ చలి వేంద్రాన్ని ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి ప్రారంభించి మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత కాలంలో ఉద్యోగులు ముందుకొచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మాథ్యూస్, మేనేజర్లు సత్యనారాయణ సాహు, రేఖ, ప్రసాద్, కృష్ణ, సూర్యనారాయణ, సుజాత, యూనియన్ నాయకులు పిఎస్ఎన్.రాజు, గన్నెయ్య, విశ్వనాథ్, బి.శ్రీనివాసరావు, సాయిబాబా మహిళా కన్వీనర్ శిరీష, శ్రీలత, శ్రీదేవి, రామలక్ష్మి,ప్రమద్వర, భువనేశ్వరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో జరుగుతున్న వివిధ సర్వేలను నూరుశాతం పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏపి సేవా, వర్క్ ఫ్రం హోమ్, ఇకెవైసి, ఎంఎస్ఎంఇ తదితర అంశాలపై ఎంపిడిఒతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాక లెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడారు. గామ వార్డు సచివాలయాల ద్వారా వివిధ అంశాల ఆధారంగా నిర్వహిస్తున్న సర్వేలో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సర్వేలను సమీకృతం చేసి తదుపరి ప్రణాళికలను అమలు చేయాల్సి ఉందన్నారు. అందుకోసం వచ్చేవారంలోగా నూటికి నూరు శాతం సర్వేలను పూర్తి చేయాలన్నారు. పెరవలి, తాళ్లపూడి, గోపాలపురం, దేవరపల్లి, కొవ్వూరు, నల్లజర్ల, రాజమండ్రి రూరల్ పరిధిలో సర్వే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 94శాతం సర్వే పూర్తి చేశారన్నారు. జిల్లాలో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రం హోమ్ సర్వే చేపట్టడంలో భాగంగా 14,23,482 మందికి 12,58,654 మంది డేటాను సేకరించామన్నారు. ప్రజలకి మెరుగైన పౌర సేవలు అందించే విధంగా ఇప్పటి వరకూ వచ్చిన 1,503 దరఖాస్తుల్లో 1,352 దరఖాస్తులను పరిష్కరించామని, 32 తిరస్కరించామన్నారు. ఇంకా 119 పరిష్కారం చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో 6,413 మంది పిల్లలకి జనన ధ్రువపత్రాలు జారీ చేయాల్సి ఉందన్నారు. ఆధార్ నమోదు కింద 40,703 మంది పిల్లలకి గాను, ఇంకా 2,921 మందికి ఆధార్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. జిల్లాలో 3,47,437 మందికి చెందిన ఇకెవైసి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకూ 80,767 మంది వివరాలు పూర్తి చేసి రాష్ట్రంలో 5వ స్థానం లో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఒ ఎ.స్లీవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

పిజిఆర్ఎస్‌లో 6,226 అర్జీలకు పరిష్కారం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పిజిఆర్ఎస్‌లో ఇప్పటి వరకూ 6,226 అర్జీలను పరిష్కరించామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం అమరావతి నుంచి సిసిఎల్ఎ కమిషనర్ జి.జయలక్ష్మి పిజిఆర్ఎస్, వాటర్ ట్యాక్స్, భూముల క్రమబద్ధీకరణ అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రశాంతి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇంకా 539 అర్జీలను పరిష్కరించాల్సి ఉందన్నారు. భూముల క్రమబద్ధీకరణ కోసం ఇప్పటి వరకు 278 దరఖాస్తులు వచ్చాయన్నారు. సంబంధిత రెవెన్యూ, పంచాయతి డిప్యూటీ తహశీల్దార్లు, గ్రామ రెవెన్యూ అధికారి, ఆర్ఐ ఆధ్వర్యంలో పరిశీలన జరుగుతుందన్నారు.విఆర్ఒ ద్వారా 251, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ద్వారా 27 దరఖాస్తులను పరిశీలించామన్నారు. 150 గజాలు లోపు 271 దరఖాస్తులు , 151-300 గజాలులోపు 6 దరఖాస్తులు, 450 గజాలు పైబడి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. నీటి తీరువా పన్నుల వసూళ్లలో భాగంగా 272 రెవెన్యూ గ్రామ పంచాయతీలకు ఇప్పటి వరకు 254 పంచాయతీల పరిధిలో వసూళ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెసి ఎస్.చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి బి.లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్స్ మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి

డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వంతల రాంబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, వెంటనే మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలని లేకుంటే నిరుద్యోగులతో కలిసి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 'చలో విజయవాడ'కు పిలుపునిస్తామని డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వంతల రాంబాబు హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లా కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం జరిగింది. అనంతరం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల కూటమి ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నోటిఫికేషన్ ఇచ్చి మూడేళ్లయినా నేటికీ పరీక్షలు నిర్వహించకపోవడం దారుణమన్నారు. ప్రతిపక్షంలో ఉండగా 'యువగలం'లో నారా లోకేష్ మాట్లాడుతూ... తాము అధికారంలోకి రాగానే ఆరు నెలలలో కోర్టు కేసులు క్లియర్ చేసి పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారన్నారు. అధికారంలోకొచ్చి తొమ్మిది నెలలైనా నేటికీ అతీగతీ లేదన్నారు. స్వలాభం కోసం సొంత ప్రయోజనాల కోసం రూ.కోట్లు ఖర్చుపెట్టి లాయర్లను పెట్టుకుని కేసుల్లో వాయిదా తీసుకుంటారని, నిరుద్యోగులకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉన్న కేసులకు న్యాయవాదిని మాత్రం పెట్టకపోవడం దారుణమన్నారు. ఇది ఎక్కడి న్యాయం అన్నారు. తక్షణమే సుప్రీం కోర్టులో ఉన్న కేసులు పరిష్కరించి పాత పద్ధతిలో రిజర్వేషన్ నిర్వహించాలన్నారు. మెయిన్స్ పరీక్షల తేదీని ప్రకటించాలన్నారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్లు డి.అశోక్, టి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర గూటికి వృద్ధులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నిరాధరణకు గురైన పలువురు వృద్ధులు స్వర్ణాంధ్ర గూటికి చేరారు. ఒక మాజీ సైనిక ఉద్యోగి. నెలకు సుమారు రూ.18 వేల పెన్షన్ సౌకర్యం ఉంది. కానీ కుటుంబం ఆదరించకపోవడంతో కొడుకుతో ఓ మాట చెప్పి రాజమండ్రి వచ్చేసాడు. రైల్వే స్టేషన్‌లో దిగిన తర్వాత ఎక్కడికి వెళ్లాలో తెలియక బెదురు చూపులు చూస్తుంటే రాము అనే ఆటో డ్రైవర్ అతన్ని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో చేర్చాడు. అతని వయసు 74 ఏళ్లు, కాకినాడ దగ్గర గొల్లలమామిడాడ అని చెబుతున్నాడు. మరో వృద్ధుడు పేరు కళ్యాణం వెంకన్న వయస్సు 74 సంవత్సరాలు. ఉచ్చిలికి చెందిన ఆయన కూలి పనులు చేసుకుంటూ జీవించాడు. వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఇంట్లో వారి నిరాధరణకు గురయ్యాడు. మనశ్శాంతి లేక వచ్చేశాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన అడపా వెంకటరావు(74) నాగమణి(60) భార్యాభర్తలు. కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి కొంతమూరులో ఉంటున్న కుమారుని చూద్దామని రాజమండ్రికి చేరారు. కొడుకు ఇంటికి తాళం వేసి ఉండటంతో ఎక్కడకు వెళ్లాలో తెలియక స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ నిరాధరణకు గురైన వృద్ధులకు ఆసరగా ఉంటామన్నారు. వారి కుటుంబ సభ్యులు గానీ, బంధుమిత్రులు గాని ఎవరు వచ్చినా వారిని అప్పగిస్తామన్నారు. వివరాలకు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో సంప్రదించాలన్నారు.

వృద్ధులతో స్వర్ణాంధ్ర నిర్వాహకుడు రాంబాబు

యథావిధిగా 'ఎన్‌టిఆర్ వైద్య సేవ'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆరోగ్య శ్రీ సేవలు మంగళవారం నుంచి యథావిధిగా కొనసాగుతున్నాయని ఎన్‌టిఆర్ వైద్యసేవా సమన్వయ కర్త డాక్టర్ పి.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలు సకాలంలో చెల్లించని కారణంగా, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు (ఆషా) సోమవారం ఉచిత వైద్య సేవలను అందించలేదన్నారు. దీనికి సంబందించిన అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు. బకాయిలను కుడా ఒక్కొకటిగా ఆసుపత్రులకు చెల్లిస్తున్నారని తెలిఆపరు. జిల్లాలో ఈ పథకం సేవలకు, అత్యవసర సేవలకు ఎలాంటి సమస్యలు రాలేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు సమస్య లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు ఈ సమ్మెలో పూర్తి స్థాయిలో పాల్గొనలేదని తెలిపారు. వారు అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు ఉచిత వైద్య సేవలను అందించాయన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రావడం తో సమ్మెను విరమిస్తున్నట్లు ఆషా సంఘ నాయకులూ తెలిపారన్నారు.

వక్ఫ్ సవరణ ముమ్మాటికీ రాజ్యాంగ ఉల్లంఘనే

రాజమహేంద్రవరం : భారతదేశంలో ఉన్న సుమారు 22 కోట్ల మంది ముస్లింల అస్తిత్వాన్ని అస్థిరపరిచే విధంగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఆమోదింప చేసుకోవడం, దానికి రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేనల కూటమి మద్దతు పలకడం దారుణమని వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ చైర్మన్ మహ్మద్ ఆరిఫ్ తీవ్రంగా విమర్శించారు. స్థానిక జాంపేటలోని తన కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. ముస్లిముల ఆస్తులను కాజేసే కుట్రలో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లును తెచ్చారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బిజెపి ప్రధాన అజెండా అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదింపబడిన రోజు భారత రాజ్యాంగానికి చీకటి రోజు అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను తిరిగి స్వాధీన పరుచుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు.

'ఉపాధి' పనులు ప్రారంభం

కడియం : మండలంలోని దుళ్ల గ్రామంలో ఉపాధి హామీ చట్టం పనులను మంగళవారం సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. పంచాయతీ పరిధిలో సుమారు 59 పనులను గుర్తించి తీర్మానం చేసి సంబంధిత అధికారులకు పంపించామన్నారు. వీటిలో 16 పనులను రూ.21.65 లక్షలతో చేపట్టేందుకు అనుమతులు వచ్చాయన్నారు. దీనిలో భాగంగా మంగళవారం పనులు ప్రారంభించామన్నారు. కూలీలకు మొదటి రోజు శీతల పానీయాలను సర్పంచ్ పట్టియ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, ఎంపిటిసి కట్టుంగ నాగరాజు, తెలుగు యువత మండల అధ్యక్షులు ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, నాయకులు తూము శ్రీను, కురుపాకల సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - చాగల్లు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఆరుగురు రైతులకు పవర్ టిల్లర్లను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతుల సమస్యలపై ఆరా తీశారు. బ్రాహ్మణగూడెం, ఎస్.ముప్పవరం రైతులు మాట్లాడుతూ దగ్గర్లో ఉన్న పొలాల్లో ధాన్యాన్ని కూడా ఇతర ప్రాంతాలకు పపించడం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే ఆయన జెసితో ఫోన్‌లో మాట్లాడారు. తమ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. కౌలు రైతులకూ తగిన న్యాయం చేస్తుందన్నారు. రైతుకు ఏ సమస్య వచ్చినా అధికారులు లేదా నాయకుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.మెరికమ్మ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్‌రావు. టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు నాదాల శ్రీరామ్ చౌదరి. బొల్లిన శివ నాగేంద్ర గారపాటి బాబురావు సుంకవల్లి రమేష్ జనసేన నాయకులు టివి.రామారావు పాల్గొన్నారు.

గోకవరం : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మిన ధాన్యానికి 48 గంటల్లో రైతుకు సొమ్ము జమ అవుతుందని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. పౌర సరఫరా శాఖ ద్వారా రైతులు ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోవచ్చున్నారు. పండించిన ముతక ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా సేకరించిన ధాన్యం లోడుతో కూడిన వాహనాలను ఎమ్మెల్యే నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

దేవరపల్లి : దేవరపల్లి మండలం యర్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం టిడిపి నాయకులు పెన్మెత్స సుబ్బరాజు ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్మి లబ్ధిపొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లిన విజయభాస్కర్, గద్దె శ్రీనివాస్, మండ సుబ్బారావు, పాలూరి బాలాజీ, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు విజయ్, మీనాక్షి రైతులు పాల్గొన్నారు

తాళ్లపూడి : రైతుల శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మలకపల్లిలో రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సుమారు రూ.3 కోట్లతో పుంత రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లోనే ఖాతాలకు నగదు జమచేస్తుందన్నారు. అవసరమైన యంత్రాలను సబ్సిడీపై అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపాక రాజేశ్వరి వ్యవసాయ శాఖ ఎడిఎ చంద్రశేఖర్, ఎఒ రుచిత, ఇన్‌ఛార్జి తహశల్దార్ భారతి, నాయకులు నామన పరమేశ్వరరావు, మద్దిపాటి ప్రకాశం, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి

నేరాలు ఘోరాలు

చెట్టు నుంచి జారిపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల పరిధి టేకిలో ఈనెల 5న చెట్టుపై నుంచి జారిపడిన గ్రామానికి చెందిన వృద్ధుడు కూలి మెర్ల వీర రాఘవ (62) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. మంగళవారం అంగర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టేకి గ్రామంలో రామాలయానికి మామిడికాయలు కోసం పొలంలోని మామిడి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారిపడటంతో బంధువులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సూచనలపై మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం వీరరాఘవ మృతి చెందినట్లు అంగర పోలీసులు తెలిపారు. ఆయన భార్య సాయి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు టన్నుల బియ్యం సీజ్

ప్రజాశక్తి - రాజానగరం

పౌర సరఫరాల శాఖ చౌకధరల దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న రెండు టన్నుల బియ్యం అక్రమంగా ఒక వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నామని రాజానగరం డిప్యూటీ తహశీల్దార్ గోలుగూరి బాపిరాజు తెలిపారు. వీటి విలువ రూ.90 వేలు ఉంటుందన్నారు. జాతీయ రహదారి పిరమిడ్ రెస్టారెంట్ సమీపంలో ఒక వాహనంలో రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఆ దాడులు నిర్వహించామన్నారు. అనపర్తి నుంచి గండేపల్లికి బియ్యాన్ని తరలిస్తున్నారని, ఈ వాహనాన్ని సీజ్ చేశామన్నారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని గొంచాల గ్రామంలో ఒక రేషన్ షాపులో పిడిఎస్ బియ్యం నిల్వలు తేడాగా ఉండటంతో సంబంధిత రేషన్ షాపు నిర్వాహకులు పోలవరపు వీరవెంకట సత్యనారాయణపై 6 ఎ కేసు నమోదు చేశారు. గొంచాల గ్రామంలోని 0425074 రేషన్ షాపులో అవకతవకలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో జిల్లా పౌర సరఫరా అధికారి ఆర్.ఎస్.ఆర్.సత్యనారాయణ రాజు స్పందించారు. ఈ మేరకు సివిల్ సప్లై డిటి కమల కుమారితో కలిసి సామర్లకోట సాయంత్రం రేషన్ దుకాణంలో సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో డీలర్ పోలవరపు వీర వెంకట సత్యనారాయణ సమక్షంలో షాపులో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో దుకాణంలో 1410 కేజీల బియ్యం ఉండాలి. కానీ కేవలం 100 కేజీలు మాత్రమే ఉన్నట్లు నిర్ధారించారు. ఈ తేడాపై డీలర్ సరైన వివరణ లేకపోవడంతో నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్

అంగన్‌వాడీల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా

ప్రజాశక్తి - రావులపాలెం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పోషణ్ పక్వాడా కార్యక్రమాలు సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. మంగళవారం ఊబలంకలో అంగన్‌వాడీల పోషణ్ పక్వాడా నిర్వహించి తల్లులకు గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ఈకార్యక్రమాలు ఈనెల 8న నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. వెయ్యి రోజులు సంరక్షణ గర్భస్థ శిశువు నుంచి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల కాలవ్యవధి వెయ్యి రోజులు సంరక్షణ ఈ సమయంలో గర్భిణి, శిశువు ఆరోగ్యంగా ఉండడానికి తగిన పౌష్టికాహారం, వైద్యపరీక్షలు, ఐరన్, కాల్షియం, అయోడిన్ సాల్ట్, విటమిన్లు, ఆకు కూరలు, కాయకూరలు, పాలు, గుడ్లు ఎడ్యుష్యరిలో ఇస్తున్న 5 రకాల బాలసంజీవిని కిట్లు ఇలా అన్ని రకాల కిట్లు తీసుకోవాలన్నారు. రోజు తినే వాటిలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని, ప్రసవ జాగ్రత్తలు, ముర్రుపాలు గురించి, 6 నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశకార్యకర్తలు తల్లులు గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

ధరలు పెంచి సామాన్యులపై భారం

ప్రజాశక్తి - అయినవిల్లి

అబద్దపు హామీలు ఇచ్చి ఇప్పుడు గ్యాస్, పెట్రోల్ డీజిల్ రేటులు పెంచి కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజలు భారంమోపిందని పి.గన్నవరం నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి గన్నవరపు శ్రీనివాసరావు మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలను ప్రజలు నమ్మే స్థితి లో లేరు అని ఆయన అన్నారు. నిరంతర ప్రజలు ఈ కూటమి ప్రభుత్వం చేసే మోసాలను గమనిస్తున్నారు అని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రజలు తప్పనిసరిగా ఈ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు.

సిపిఐ ప్రచార జాతా

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం లో సిపిఐ ప్రచార జాతా నిర్వహించారు. సిపిఐ పార్టీ ఏర్పడి వందేళ్ళు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార జాతాలో భాగంగా మంగళవారం కపిలేశ్వరపురంలో చేరుకున్నారు. ఈ జాతాకు సిపిఐ నాయకులు స్వాగతం పలికారు. సిపిఐ నాయకులు ఆంకె కామేశ్వరరావు, చిట్టూరి నాగేంద్ర ప్రసాద్, గుత్తి నాగేశ్వరరావు, తదితరులు మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి, తెలైన్మ ప్రాంతాల్లో దాడులు అరికట్టాయంటే ఎంతో సాహసం, ఎన్నో యుద్ధాలు, త్యాగాలు, మరెన్నో బలిదానాలతో సాగిన ఉద్యమ ఫలితం నేడు అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్న ఫలాలు అన్ని కమ్యూనిస్టుల పోరాట ఫలితం అన్నారు. కార్యక్రమంలో చిట్టూరి సత్యనారాయణ, కొప్పిశెట్టి అన్నవరం, నామాల విష్ణు, పలువురు పార్టీ కార్యకర్తలు, ఎఐటియుసి సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి యానిమేటర్ల వినతి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా వ్యాప్తంగా ఉన్న వెలుగు యానిమేటర్లు సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు (ఇంచార్జ్) వినతిపత్రం అందజేశారు. (ట్రాన్స్) ఫర్ మీద వచ్చిన పీడీని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి జిల్లాలో ఉన్న సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి యానియన్ అధ్యక్షులు జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా కష్టవేణి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 80 సిసిల పోస్టు కాళీ ఉన్నాయని వీటిని అర్హులైన వి.బి.ఎ లతో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి వి.ఐ.ఎ ఆధ్వర్యంలో ఉన్న గ్రూపులకు ఎన్యుమరేటర్ ని నియమించడం వల్ల భవిష్యత్తులో విఒఎల వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారుతుందని ఉన్న అనుమానాల్ని పీడీ ముందుకు తీసుకు వచ్చారు. అలాగే పెండింగ్ ఉన్న ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కొన్ని మండలాల్లో దాదాపు 15, 16 నెలలు విఒఎల వేతనాలు పడలేదని వెంటనే ఈ సమస్యల పరిష్కారం చేయాలని కృష్ణవేణి విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రాజెక్ట్ డైరెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రపురం, అల్లవరం, కాట్రేనికోన, రావులపాలెం ఆత్రేయపురం సంబంధించిన వెలుగు యానిమేటర్లు పాల్గొన్నారు.

పీడీకి వినతి పత్రం అందజేస్తున్న విఒఎలు

పివి వర్ధంతిని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - కాకినాడ

శ్రీకాకుళం జిల్లా పలాసలో ఈనెల 13వ తేదీన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం కచేరి పేటలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో వర్ధంతి సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1967 నాటి శ్రీకాకుళం పోరాటంలో పైలా వాసుదేవరావు తన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాన్ని సాగించారని అన్నారు. పోలీస్, ప్రభుత్వ నిర్బంధాన్ని లెక్కచేయకుండా జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారని కొనియాడారు. ఆనాటి దోపిడీ పీడనలు నేటికీ కొనసాగుతున్నాయని, పీడిత ప్రజల విముక్తికి విప్లవమే శరణ్యమని, అందుకోసం పైలా వాసుదేవరావు 15వ వర్ధంతిని విజయవంతం చేసి, విప్లవానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్.రాఘవులు, ఐఎఫ్‌టియు నాయకులు జి.రాజ్‌కుమార్, దుర్గారావు, నాగేశ్వరరావు, చంద్రరావు, తాతారావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ నాయకులు సతీష్, అడపా రాజు పాల్గొన్నారు.

ముద్రగడను కలిసిన గణేష్

ప్రజాశక్తి - కిర్లంపూడి

మాజీ మంత్రి, వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం ను, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును వైసిపి నాయకుడు జక్కంపూడి గణేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ జక్కంపూడి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసి రాజకీయాల్లో ఉన్నత స్థాయికి గణేష్ ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోట రామకృష్ణ, నరవ గోపాలకృష్ణ, సందీప్ పాల్గొన్నారు.

రీ సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో మొదటి విడత ఎంపిక చేసిన గ్రామాల్లో నిర్వహిస్తున్న రీ సర్వేను వేగవంతం చేయాలని ఆర్‌డిఒ శ్రీరమణి ఆదేశించారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో 11 మండలాల రీ సర్వే డిటిలు, సర్వేయర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పూర్తయిన వెంటనే రెండవ విడత ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే పనులు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వేగవంతంగా రీ సర్వే పూర్తి చేయాలన్నారు. మండలాలవారీగా రీ సర్వే ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డివిజనల్ డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, అంబికాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, ఈలకొలను గ్రామ మెయిన్‌రోడ్డు వీధి కాపురస్తులు ఎరుబండి చంద్రరావు గారి కుమార్డు ఎరుబండి శివకుమార్, డోర్ నెం. 3-113 యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ **SO964276** తేదీ. 20-04-2018 కలది. 24-03-2025వ తేదీన మా ఇంటి నుండి రంగంపేట సెంటర్లో గల జిరాక్స్ షాపునకు వెళ్లుచుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావునా ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఎరుబండి శివకుమార్
S/o. చంద్రరావు, డోర్ నెం. 3-113
మెయిన్ రోడ్డు వీధి, ఈలకొలను
రంగంపేట మండలం.. తూర్పుగోదావరి జిల్లా.
సెల్ నెం. 80082 79005

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A. No. 431/2024
E.P. No. 24/2020
O.S. No. 147/2024

Between:
సత్తి వెంకటరెడ్డి ...*DHr*
AND
అయినాల దేవి లలిత (died) వగైరాలు
...*JDr/ Proposed LR's*

To:
గోపిశెట్టి శ్రీవాణి, W/o. వెంకటేష్, 26 సం॥లు, హౌస్ వైఫ్, డోర్ నెం. 28-4-16, ముచ్చుమిల్లి, రామచంద్రపురం, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం DMC.
-3వ రెస్పాండెంట్/ Proposed LR

పై నెంబరు పిటిషన్ దావా గ్రంథమునకు సంబంధించి 3వ రెస్పాండెంట్ యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **దివి. 22-4-2025 వాయిదాగా అయి వున్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకోవలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 22-4-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్/ DHr తరపు అడ్వకేట్
అనపర్తి, సెల్: 9849484239

ఘనంగా వాడపల్లి వెంకన్న కల్యాణం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం మంగళవారం ఘనంగా జరిగింది. స్వామి వారి తీర్థ కళ్యాణోత్సవంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఏకాదశి పర్వదినం కావడంతో యాత్రికులు స్వామివారి ఆలయానికి క్యూ కట్టారు. ఉదయానే స్వామివారికి మేలు కొలుపు తదితర పూజలు నిర్వహించారురు. మధ్యాహ్నం ఎదురుకోలోత్సవం అనంతరం స్వామివారి రథోత్సవం జరిగింది. రాత్రి7.30 గంటలకు స్వామివారి కళ్యా ణం సందర్భంగా ఆలయం నుండి భాజా భజంత్రీలు, సన్నాయి మేళాలు, పలు సాంస్కృతి కార్యక్రమాల నడుమ స్వామివారిని ఆలయం నుండి శ్రీనివాస ప్రాంగణంలో ఉన్న కల్యాణ మంటపానికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో స్వామివారి కళ్యాణం ఘనంగా అర్చకులు నిర్వహించారు. 20వేల మంది కళ్యాణి వీక్షించేలా అధికారులు ఏర్పాటు చేశారు. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు , కొత్తపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. జెసి నిషాంతి, కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ దంపతులు, డిఎస్‌పి ఎస్.మురళి మోహన్ దంపతులు, తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు దంపతులు, మాజీ ఆలయ ఛైర్మన్ కరుటూరి నరసింహరావు, హేమా వతి దంపతులు, ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావు దంపతులు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరు వెంకట రాజు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

స్వామి వారి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు, వేదపండితులు

సర్టిఫికెట్స్ పడిపోయినవి

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కె.ఇ.చిన్నాయిపాలెం గ్రామానికి చెందిన చిటికెల సత్య జగదీష్, S/o. సత్యనారాయణ, వయస్సు 33 సం॥లు, బిసి (డి), నేను కె.ఇ.చిన్నాయిపాలెం గ్రామం నుండి 10-3-2025న తుని వెళ్ళడానికి ఆర్‌టిసి బస్సు ఎక్కి కోటనందూరు వెళ్తుండగా నా చదువు తాలూకా డి.ఫామ్.సి కౌన్సిల్ సర్టిఫికెట్స్ బ్యాగ్‌తో పాటు పడిపోయినవి. ఎంత వెతికిన దొరకలేదు. నాయొక్క సర్టిఫికెట్స్ ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

అడ్రసు: చిటికెల సత్య జగదీష్
S/o. సత్యనారాయణ
కె.ఇ.చిన్నాయిపాలెం గ్రామం
కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9494906147

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలంలోని, భట్లమగుటూరు గ్రామం చెందిన S.No. 202/1C1 & 202/1C2 గల డాక్యుమెంట్ మొగళ్ళమూరు గ్రామం నుండి అల్లవరం వచ్చు మార్గంలో పోయినవి. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపరచవలెను.

అడ్రసు: చింత అనురాధ
W/o. టి.ఎస్.ఎన్.మూర్తి
హౌస్ నెం. 1-99, మొగళ్ళమూరు (V)
అల్లవరం మండలం
అమలాపురం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.2316 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager
...Plaintiff
And
Sri Matti Koteswara Rao, S/o. Narasimham, aged about 46 years, Occ; Manufacturing Business, R/o 5-893, Road No. -13, Near Church, Nethaji Nagar, Bommuru, Rajahmundry- 533124. A.P
...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.3,48,479.44Ps. (Rupees Three Lakh Forty Eight Thousand Four Hundred Seventy Nine and Forty Four Paise\only)with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to **15-04-2025** for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

In the Court of the 1st Addl. Civil Judge (Senior Division) Kakinada
F.D.P. No. 7/2024 in O.S. No. 536/2016

Between:
Sagani Gangadhara Rao and another
...Petitioners/ Plaintiffs
AND
Voleti Venkateswarlu (died) and Others
...Respondents/ Defendants

3rd Respondent/ Defendant:
Voleti Srinivas, S/o. Saheb, C/o. Voleti Veerababu, D.No. 62-9-63/15, Durga Street, Jagannaickpur, Kakinada.

In the above matter the 3rd Respondent/ Defendant is evading to receive suit summons from the Hon'ble Court. The Hon'ble Court was pleased to post the matter **to 17-4-2025 at 10.30 A.M.** for appearance of the 3rd Respondent/ Defendant before the Hon'ble Court. If you failed to appear before the Hon'ble Court either in person or through your council on 17-04-2025 at 10.30 a.m. the Hon'ble Court decide the matter in your absence.

//By Order//
G.V.R.SARMA, Advocate
#8-14-22, Gandhi Nagar
Kakinada Kakinada
Dt. 07-4-25 Cell: 9440118123

ఈదురుగాలులు, భారీ వర్షం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో మంగళవారం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న డ్రెయినేజీ పొంగి వాదాలకుంట వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై నుంచి ప్రవహించింది. అదే సెంటర్లో వర్షపు నీరు ఆగడంతో వాహనచోదకులు ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఆకస్మిక వర్షానికి పనలపైన పంట తడిచింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. ఐదున్నర గంటలకు ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉరుములతో భారీ ఈదురు గాలులతో వర్షం పడింది.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సిసి కెమెరాల అందజేత

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ నేతృత్వంలో మంగళవారం పట్టణంలో పట్టణ ప్రజల భద్రతకు దోహద పడే రూ.2 లక్షల రూపాయిల విలువ గల సిసి కెమోరాలను పోలీసు అధికారులకు అందించారు. వీటిని అమలాపురం పట్టణం లో గడియార స్తంభం సెంటర్, కలశం సెంటర్, ముమ్మిడివరం గేటు సెంటర్ లలో ఏర్పాటు చేస్తామని పట్టణ సీఐ వీరబాబు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు తెలిపారు. అమలాపురం గడియారస్తంభం సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కల్వకొలను తాతాజీ, యెండూరి నాగ బాబు, కుప్పాల రామకృష్ణ, ఆకే సూరిబాబు, తోట బాబ్జి, సతీష్, అడపా బాబ్జి, అప్పలరాజు, సప్పా నాగేశ్వరరావు ,తిరుమనాథం బుజ్జి, అమలాపురం సబ్ డివిజన్ పోలీసు అధికారి టిఎస్ఆర్ కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు సిసి కెమెరాలు అందజేత

పదవ తరగతి మార్క్‌లిస్ట్ పోయినది

గుడివాడ మండలం, గుడివాడ గ్రామ కాపురస్తురాలు, **గూడపాటి జయ శ్రీ, తండ్రి: కిరణ్ అను నాయొక్క పదవ తరగతి ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ ది.01.04.2025వ తేదీన జిరాక్స్ తీయించుకొని నిడదవోలు నుండి గణపతి సెంటర్ దారి మార్గంలో స్కూటీపై వెళుచుండగా పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.**

గూడపాటి జయ శ్రీ, తండ్రి: కిరణ్
ఫోన్: 9966911740

BEFORE THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
E.P. No. 25 of 2023 IN OS. No. 54 of 2021

Between:
G. Prasad Rao.
...Petitioner/Decree Holder
AND
V. V. Satyanarayana Varma (Died per LRs) Sri. Venkatanarsimha Raju & others.
...Judgment Debtors

NOTICE

To,
Kakarlapudi Alivelu Mangadevi W/o Ramakrishna Raju, Aged 38 years, Occ: Housewife, R/o H. No. 1-1, Near Bridze Gogullanka, Guthinadevi, East Godavari District, Andhra Pradesh
.....Judgment Debtor No. 3

Whereas the decree holder filed a suit for specific performance on agreement of sale against V. V. Satyanarayana Varma and the same is decreed. After the decree the said V. V. Satyanarayana Varma died and based on the decree the decree holder filed an execution petition against his legal heirs and you are one of the legal heirs of V. V. Satyanarayana Varma. Now, the above said execution petition is posted on **28-04-2025** at 10:30 am for your appearance is required. On the said date and time you should appear in the said court either in person or through Advocate if you fail to appear before the above said court for any reasons the forum shall decide the case on merits.

//BY ORDER OF THE COURT//
M. GOVARDHAN,
Advocate,
Ramachandrapuram, Sangareddy
District Telangana

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. 14/2024
ఓ.యస్. 97/2015

Between:
1. శ్రీ కొత్త శ్రీరామచంద్రశేఖర్
-డి. హెచ్. ఆర్/ వాది
మరియు
1. శ్రీ అల్లక శ్రీనివాసరావు, తండ్రి: లేటు సుబ్బారావు, ప్రస్తుతం: డోర్ నెం. 73-7-5/3బి, నారాయణపురం, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా
-జె.డి. ఆర్/ ప్రతివాది

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్. అయిన మీకు U/o 21 Rule 64 to 66 ప్రకారం Sale Notice నందు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 24-4-2025వ తేదీ ఉదయం 10.30 గంటలకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచవలెను లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-4-2025

ఉప్పల కృష్ణారావు
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:07-4-25 సెల్: 9440144815

పూడిక తొలగింపు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపేట

అవిడి గ్రామంలో గోరింకలకాలువలో కలిసి డ్రెయినేజీ పూడిక తొలగింపు పనులకు కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బండారు

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరంలో ప్రవేశించిన విద్యార్థులకు కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చేతుల మీదుగా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, వాడ్రేవుపల్లి

టెండరు ప్రకటన

రిక.నెం. టెండర్స్/2025 తేది. 08-04-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, వాడ్రేవుపల్లి గ్రామపంచాయతీ ఈదిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 11-04-2025 సం॥రం ఉదయం గం॥ 10.00ల నుండి మధ్యాహ్నం గం॥ 3.00 ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు తీసుకొనబడును. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈదిగువ చూపిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రసీదు పొంది టెండరునకు జతపరచవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయం పనిచేయు వేళలలో సంప్రదించవలెను.

వ.నెం.	వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	ప్రజారోగ్య సామాగ్రి	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	200/-
2	కార్యాలయ స్టేషనరీ, పుస్తకములు & ఫారములు	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	100/-
3	ఎలక్ట్రికల్ సామాగ్రి	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	200/-

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **శ్రీమతి ప్రత్తిపాటి ఉమామహేశ్వరి**
సర్పంచ్, గ్రామపంచాయితీ, వాడ్రేవుపల్లి

సం/- **శ్రీమతి ఎం.సిందు,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, వాడ్రేవుపల్లి

SUMMONS/NOTICE FOR SERVICE BY ADVERTISEMENT IN A NEWS PAPER (Order V Rule 20) IN THE HON'BLE VI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, AT KAKINADA
O.S. No. 38 of 2019

BETWEEN:
Veera Venkata Srinadh Raju Jampana & another ... Plaintiffs
AND
Medimetla Prasad @ Dorababu & others
... Defendants

To,
1. Medimetla Prasad @ Dorababu, S/o Satyanarayana,
2. Koripella Venkata Raju, S/o Satyanarayana Murthy,
3. Chikalla Ramachandra Rao, S/o Not Known to Plaintiffs
4. Srihari Rao Chundru, S/o Shri Sri Venkanna
5. Nandikolla Veeraju, S/o Not Known to Plaintiffs
6. Koripella Suryakantham W/o Late Koripella Venkataraju
7. Koripella Ramchendar Rao S/o Late Koripella Venkataraju
8. Garigipati Sri Devi D/o Late Koripella Venkataraju
9. Chodi Manorama D/o Late Koripella Venkataraju
10. Muthayala Bharathi D/o Late Koripella Venkataraju

WHEREAS the Plaintiffs i.e. Veera Venkata Srinadh Raju, S/o Venkata Satyanaryana Raju & another, R/o Kakinada have preferred the above suit against the listed Defendants. The Defendant No.2 in the above case Mr. Koripella Venkata Raju, S/o Satyanarayana Murthy, R/o Machavaram, Rayavaram Mandalam, Ramachandrapuram, A.P. died on 14-08-2020. Since No.6 to No. 10 are arraigned as legal heirs of Mr.K. Venkata Raju, Defendants 6, 9 and 10 had been served summons and as there has been no representation, they have been set exparte. Defendants No 7 & 8 are hereby summoned to appear in court in person or by the pleader on 17th day of April 2025 at 10:30 AM to answer the same, failing which, the case would be disposed off exparte.

Defendants No. 7 & 8 are hereby given notice as they are legal representatives of Late Koripella Venkata Raju along with D6, 9 & 10 to appear before the Hon'ble Court. Hence, this notice.

// By order of the Hon'ble court //
Midhun Kumr Allu
Second Floor,Futura, Plot No 154,
Rajeswari Nagar, Kondapur,
Hyderabad - 500 084.**Cell: +91 8309524404**

గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోలు ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం యానాం కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారుల వినియోగించే గ్యాస్ ధర పెంచడాన్ని తక్షణమే విరమించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకపక్క నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్నాయని, ఈ సమయంలో ప్రజలపై మరిన్ని భారాలు వేయడం తగదన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురుకు ధర తగ్గుతున్నప్పటికీ గ్యాస్ పెట్రోలియం ఉత్పత్తులపై భారాల మోపడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, తక్షణం పెంచిన గ్యాస్, పెట్రోలు ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను చైతన్యవంతులను చేసి కేంద్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు.

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.186/2024 in O.S.604/2024

Between:
Smt.Bhattu Sudhadevi
...Petitioner/Plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... Respondents/Defendants
To
Respondent/Defendant no.2:
Sri Nimmakayala Veera Venkata Rama Lakshmana Manikhanta Manoj, S/o.Sri Nimmakayala Chandrarao, residing at Door No.3-31/2, F.C.I.Colony, Valasapakala, Kakinada, East Godavari District-533005.

Please take Notice that the above named Petitioner/plaintiff filed the above I.A against you & 2 others and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025**, on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.

(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates,
Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.187/2024 in O.S.604/2024

Between:
Smt.Bhattu Sudhadevi
...Petitioner/Plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
... Respondents/Defendants
To
Respondent/Defendant no.2:
Sri Nimmakayala Veera Venkata Rama Lakshmana Manikhanta Manoj, S/o.Sri Nimmakayala Chandrarao, residing at Door No.3-31/2, F.C.I.Colony, Valasapakala, Kakinada, East Godavari District-533005.

Please take Notice that the above named Petitioner/Plaintiff filed the above I.A against you & 2 others and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025**, on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.

(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates,
Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.604/2024

Between:
Smt.Bhattu Sudhadevi
. . . Plaintiff
And:
Sri Bendapudi Krishna & 2 others
. . . Defendants
To
Defendant no.2:
Sri Nimmakayala Veera Venkata Rama Lakshmana Manikhanta Manoj, S/o.Sri Nimmakayala Chandrarao, residing at Door No.3-31/2, F.C.I.Colony, Valasapakala, Kakinada, East Godavari District-533005.

Please take Notice that the above named Petitioner/Plaintiff filed the above I.A against you & 2 others and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **16-04-2025**, on that day you should personally or through Advocate attend before the above said Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence ex parte as per law.

(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates,
Visakhapatnam

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT ::HYDERABAD
O.S.NO.1454 OF 2022

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager (Law)
...Plaintiff
AND
Sri Senapathi Lakshmana Rao, S/o. Sri Linganna Dora, aged about 34 years, Occ: Proprietor, Usha Travels, D.No.20-971, Verrabhadranagar, Yerrakonda, Dowleswaram-533125.A.P. **...Defendant**

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.4,94,222-36Ps. (Rupees Four Lakhs Ninety Four thousand Two hundred and Twenty two and Thirty six Paisa only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 23-04-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh,
Hyderabad-500 036